## 30 సంవత్సరాల తరువాత మరలా దొడ్ల కుటుంబానికి వవ్వేరు బ్యాంకు అవకాశం దక్కింది : డాక్టర్ నమృతారెడ్డి



**బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం బ స్టాండ్ సెంటర్‌లో 2 ఎకరాల విస్తీర్ణంలో ఎంతో చక్క గా ఉన్న వవ్వేరు కో ఆపరేటివ్ బిల్డింగ్, పెద్దఎ త్తున రైతుల్ని చూస్తే చాలా ఆనందంగా వుందని వవ్వేరు బ్యాంకు వ్యవస్థాపకులు దొడ్ల లక్ష్మీనరసారెడ్డి ముని మనమరాలు డాక్టర్ బి.నమృతారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. వవ్వేరు బ్యాంకు చైర్మన్‌గా దొడ్ల విజయలక్ష్మీ ప్రమాణస్వీకరంలో ఆమె ఉద్వేగభరితంగా మాట్లా డారు. 1957 లో రైతుల అభ్యున్నతిని కాంక్షించి మా ముత్తాత దొడ్ల లక్ష్మీనరసారెడ్డి 2 ఎకరాలు పొలాన్ని బ్యాంకు కేటాయించి బ్యాంకుని ఏర్పాటుచేశారు. 1957 నుండి 95 వరకు దొడ్లవారి ఆధీనంలోనే బ్యాంకు వున్నింది. 30 సంవత్సరాల తరువాత మర లా దొడ్ల వారి కుటుంబంకి అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశం ఇచ్చిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి డాక్టర్ నమృత ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బ్యాంకు వున్న స్థలం మొత్తం సుమారు 70 కోట్లు విలువ చేస్తుందని పెద్దలు చెబుతుంటే చాలా ఆనందంగా ఉందని ఆమె ఉద్వేగానికి గురైయ్యారు. రైతులందరు ఈ బ్యాంకును మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆమె కోరారు.వవ్వేరు బ్యాంకు రాష్ట్రంలో అగ్రస్దానంలో ఉందంటే మాకుటుంబానికి ఎంతో సంతోషంగా ఉందని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## బుచ్చి తహసిల్దారును సన్మానించిన నాయకులు



**బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త** స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకోని బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా మండలంలోని నాయకులు శనివారం ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పంచేడుకు చెందిన కోవ్వోలు అమర్‌నాద్‌రెడ్డి, మినగల్లు నాయకుడు సురేష్‌రెడ్డి,కావలి వెంకటేశ్వర్లు ఆయనకు మాలలు వేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అమర్‌నాద్‌రెడ్డి మాట్లాడుతు తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లుకు ప్రభుత్వం అవార్డు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. నిత్యం ప్రజల మద్యలో ఉంటు వారి సమస్యల సాధనకు కృషి చేసే మంచి అధికారి తహసిల్దారు వెంకటేశ్వర్లు అని కొనియాడారు. ఆర్ఐ శాంతిప్రియ, విఆర్ఓ సుష్మా,రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ప్రజల హర్షం



**దగదర్తి, ఆగష్టు 16, ప్రభాతవార్త** దగదర్తి మండలం తడకలూరు గ్రామ పంచాయతీలోని పాత అరుంధతివాడలో 16కేవీ సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంక టకృష్ణారెడ్డి ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి సూచనల మేరకు తడకలూరు గ్రామ టీడీపీ నాయకుడు మాజీ సర్పంచ్ జలదంకి శ్రీహరి ఆధ్వర్యంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పట్ల అరుంధతివాడ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తడకలూరు గ్రామంలో పాత అరుంధతీయవాడలో ఎన్నో సంవత్సరాలుగా లోఓల్టేజి కారణంగా విద్యుత్ ఉన్నా లేనట్టుగా గుడ్డి కరెంటుతో ఇబ్బంది పడు తున్నారు. ఈ విషయాన్ని ఇటీవల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటి కార్యక్రమంలో తెలియజేయగా వెంటనే ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించిన అరుంధతీయ వాడలో 16కేవీ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చడం జరిగింది. లోఓల్టేజి సమస్యను పరిష్కరించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## లుంబిని విద్యాలయంకి అపస్మా అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డు అందజేత



చేజర్ల ఆగష్టు 16 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని పదోతరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సా ధించిన లుంబిని ప్రవేటు విద్యాల యానికి 2024-25 సంవత్సరంకి గాను శనివారం అపస్మా అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డును అంద జేశారు.ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాలలో 6 వందల మార్కులు గాను 596 మార్కులు సాధించడంతో లుం బిని పాఠశా లకు చీరాలలో ఎమ్మెల్యే ఎం.మాల కొండయ్యాయాదవ్ అవార్డును లుంబిని పాఠశాల యాజ మాన్యం డి రమేష్‌కి అందజేశారు. అనంతరం లుం బిని విద్యాలయానికి అవార్డు అందజేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి ఎంవి రామచంద్రారెడ్డి పాల్గోన్నారు.

## గౌతు లచ్చన్నకు ఘన నివాళి



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు-కూలీల హక్కుల పోరాట యోధుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జయంతి సందర్భంగా జిల్లా యస్.పి. జి కృష్ణకాంత్ తన కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లచ్చన్న రైతుల కోసం, ఓటు హక్కు లేని ప్రజల కోసం పోరాటం చేశారని, పలాసలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్య మంలో కూడా పాల్గొని, బ్రిటిష్ రాజ్‌కు వ్యతిరేకంగా లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలి చ్చిన కితాబే సర్దార్ అని కొనియాడారు. రాజకీ యా లలోపారదర్శకత, నిజాయితీ ప్రజా సేవకు ఆయన ఒక మంచి ఉదాహరణగా పేర్కొన్నారు.

## రాజకీయ విలువల కోసం పనిచేసే వ్యక్తి ఆర్ డి విల్సన్ .....



**కావలి ఆగష్టు16 ప్రభాతవార్త**

కావలి శాసన సభ్యులు దిగుమతి వెంకట కృష్ణారెడ్డిని తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి. విల్సన్ (శరత్ చంద్ర.) శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి ఆర్ డి విల్సన్ ను దృశ్యాలు వాలతో ఘనంగా సత్కరించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు సాహితీ రంగంలో విశేష కృషి చేస్తున్న విల్సన్ కి బాధ్యతాయుత మైన పదవి ఇవ్వడం హర్షనీయం అని ఈ సందర్భంగా తెలియజేశారు. కావలి వాసి కావడం విద్యార్థి జీవితం లో తన సహచరుడు కావడం ఆనంద దాయకం అన్నారు.రాజకీయ విలువల కోసం పని చేసే వ్యక్తి కి పదవి ఇవ్వడం ద్వారా కూటమి ప్రభుత్వం మంచి సందేశం ఇచ్చినట్టు అయ్యింది అన్నారు ఆయన. తెలుగు భాష ఔన్నత్యం పెంచడానికి ఈ పదవి ఉపకరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు కుట్టు బోయిన బ్రహ్మానందం, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి ,బిజెపి కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నెల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త -వైద్యం బాలాజీ నగర్‌లోని టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు.

## క్యాన్సర్ బాధితులకు ఆసరాగా నిర్మల్ కుమార్




**నెల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త** నెల్లూరులోని కొండాయపాలెం గేటు వద్దనున్న అబైండింగ్ చర్చి టైటిల్స్ నిర్మల్ కుమార్ పెద్ద మనసుతో పేదలకు సాయం అందిస్తున్నారు. అనేక రుగ్మతలతో బాధపడుతున్న పేద ప్రజలకు తన వంతు సాయంగా సేవా కార్యక్రమాలు చేస్తూ వారికి ఆసరాగా నిలుస్తున్నారు. శనివారం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్న పేదలకు న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ హాజరై తన చేతుల మీదుగా క్యాన్సర్ బాధితులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించారు. ఈ సందర్భంగా గురుకుల కిషోర్ మాట్లాడుతూ నిర్మల్ కుమార్, అనేక మంది పేద క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తుండడం సంతోషదాయకమన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు కూడా న్యూట్రిషన్ ఫుడ్ ఆయన అందిస్తున్నారని, సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. క్యాన్సర్ రోగులకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వల్లవారికి కుటుంబంలో కొంత ఊరట లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ బాధితులలో అబైండింగ్ హోప్ చర్చ్ నిర్మల్ కుమార్, సమాజ సేవకురాలు జయమ్మ, విలియమ్స్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్, సిటీ నాయకులు కేశవ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో ఘనంగా ఏపిజిఈఏ గుర్తింపు దినోత్సవం



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 16, ప్రభాతవార్త** నేడు నగరంలోని శ్రీ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంఘ గుర్తింపు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ చక్రవర్తి, మాజీ జిల్లా అధ్యక్షులు వై రమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బి సుధాకర రెడ్డి అధ్యక్షత వహించారు. సుధాకర రెడ్డి మాట్లాడుతూ సంఘానికి గుర్తింపు వచ్చి నేటికి 6 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల సాధనకై పాటుపడుతూ, వారి సంక్షేమానికి పాటుపడుతూ ఏపిజిఈఏ ముందుకెళుతూ ఉందని అన్నారు. ఈనాటి గుర్తింపు దినోత్సవ స్ఫూర్తితో కార్యవర్గ సభ్యులు ఉద్యోగ సేవలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి సంఘ ప్రతిష్ఠ పెంచాలని సూచించారు. అలాగే జిల్లా కార్యదర్శి రాంప్రసాద్ ప్రస్తుతం ఏపిజిఈఏ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టీ త్రాగుతూ మాట్లాడుకుందాం రండి కార్యక్రమంపై పలువురు కార్యవర్గ సభ్యుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళావిభాగం చైర్ పర్సన్ సుజాతాబాయి, సచివాలయ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు బషీర్, జిల్లా సంయుక్త కార్యదర్శి దినేష్, సిటీ యూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, పెన్షనర్ సంఘ కోశాధికారి విశ్వనాథం, శశి కుమార్, కోవూరు తాలూకా అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్, చంద్రకిరణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా సిద్దు జన్మదిన వేడుకలు..

### సిద్దు సేవలు అద్భుతం కావ్య కృష్ణారెడి
### 200 పైగా యువకులు పాల్గొని రక్తదానం చేశారు
### 500మందికి పేదవారికి అన్నదానం చేశారు



**కావలి ఆగష్టు16 ప్రభాతవార్త**

కావలి జనసేన యువ నాయకుడు సిద్దు జన్మదిన వేడుకలు కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద ఆయన స్నేహితులు,శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ జనసేన నాయకుడు సిద్దు కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీ తరుపున అనేక పోరాటాలు,ఉద్యమాలు,సేవా కార్యక్రమాలు చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని వీటన్నిటితో క్రీడాలను ప్రోత్సహిస్తూ క్రీడాకారుల్ని మద్దతుగా నిలబడుతున్నారని కొనియాడారు. సిద్దు స్నేహితులు,శ్రేయోభిలాషులు,పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



**కావలి ఆగష్టు16 ప్రభాతవార్త** కావలి పట్టణంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతు లచ్చన్న సాధారణ కుటుంబంలో పుట్టినా అసాధారణ వ్యక్తిత్వాన్ని చూపించి, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడారన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. సర్దార్ వల్లభభాయి పటేల్ తర్వాత సర్దార్ బిరుదు పొందిన ఏకైక తెలుగువాడు గౌతు లచ్చన్న అని, ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, పోరాట పటిమ వల్లే ఈ బిరుదు లభించిందన్నారు. స్వాతంత్ర సమరంలో 43 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించడం ద్వారా ఆయన దేశభక్తిని చాటుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మూడు సార్లు, ఎమ్మెల్యేగా పలుమార్లు ఎన్నికై ప్రజాసేవ చేసిన లచ్చన్న కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానుభావుడన్నారు. బడుగు-బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. వృత్తిరీత్యా గౌడుకైనా, మద్యపానం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని భావించి, సమాజ భవిష్యత్తు కోసం మద్యపానాన్ని నిషేధించాలని పోరాడిన ధీరుడు లచ్చన్న అని, ఆయన చూపిన మార్గంలో నడవడం మన అందరి బాధ్యత అని అన్నారు. లచ్చన్న జీవితం ఒక స్ఫూర్తి దీపం అన్నారు. సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతి, సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు కావలి ప్రజలకు ఒక స్ఫూర్తిదాయక సందర్భమయ్యాయని, ఆయన కలల సాకారం కోసం రాజకీయ రంగంలో, ప్రజాసేవలో తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సమాజ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నారెడ్డిపాళెంలో కోలహలంగా ఉట్టి మహోత్సవం



**సంగం ఆగష్టు 16 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారామస్వామి దేవస్దానం వద్ద కృష్ణాష్టమి పురస్కరించుకొని కోలహలంగా ఉట్టి మహోత్సవాన్ని నిర్వహించారు. పిల్లలు కోలహలంగా ఉట్టి కొట్టారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా పొనకా మోహన్‌రెడ్డి వ్యవహారించారు. కార్యక్రమాలను వెంగారెడ్డిపాళెంకి చెందిన కనుమూరు సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కనుమూరు విజయలక్ష్మీ, రంజిత్‌రెడ్డి, డాక్టర్ దివ్యారెడ్డి, యాళ్ళగోపాల్‌రెడ్డి,చెన్నారెడ్డి గోపాల్‌రెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ఆత్మారామస్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## నెల్లూరు సిటీలో టిడిపి నుంచి వైసిపిలోకి 20 కుటుంబాల చేరిక



**నెల్లూరు రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త** నెల్లూరు సిటీ నియోజ కవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ రోజురోజుకి పెరుగుతోంది. ఈ క్రమంలో రాంజీ నగర వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మరోసారి చేరికలు జరిగాయి. నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపి నుంచి 20 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఈ చేరికలు 10వ డివిజన్ వైసీపీ నేత జి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడిన ఆయన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ బలోపేతం దిశగా చురుగ్గా పనిచేయాలని, రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే అందరి లక్ష్యంగా ఉండాలని సూచించారు. అలాగే డివిజన్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని నేరుగా పార్టీ కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చని ఆయన అన్నారు. ప్రస్తుతం పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యం ఇవ్వబడుతుందని చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ చేరికలతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు





కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : కోవూరులోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ కృష్ణ పరమాత్మునికి శనివారం కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలమునే అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అనంతరం భక్త బృందం ఆధ్వర్యంలో హరినామ సంకీర్తనలు సాంప్రదాయబద్ధంగా చేపట్టారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యమ్రాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



పెంచలకోన(రాపూరు),ఆగష్టు16ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మ వార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో కళ్యా ణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## సిద్దవరం క్రిష్ణమందిరంలో ఘనంగా గోకులాష్టమీ వేడుకలు

### ..భక్తి శ్రద్దలతో స్వామి వారి కళ్యాణం



**రాపూరు,ఆగష్టు16ప్రభాతవార్త** మండలంలోని సిద్దవరం బిసీ కాలనీలో వున్న శ్రీశ్రీశ్రీ రుక్మిణీ సత్యభామ సమేత, శ్రీకృష్ణ మందిరంలో శనివారం గోకాలాష్టమి(కృష్ణామి) సందర్భంగా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం, పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 7.45 నుండి మద్యాహ్నం 12.05 వరకు స్వామి వారి కళ్యాణం వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదుపరి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వామి వారి ఆలయం వద్ద కోలాటం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 12 గంటలకు స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమం అత్యంత వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారికి పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ మేరిగకు మాజీ సీఎం జగన్ పరామర్శ..సజ్జల, వైవి సుబ్బారెడ్డి పరామర్శ



**రాపూరు,ఆగష్టు16ప్రబాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల యంఎల్సి మేరిగ మురళీధర్‌ను శనివారం రాష్ట మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి ఆధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఫోన్ చేసి పరమార్శించారు. గురువారం మేరిగ తండ్రి ఆనంధ రావు మృతి చెందిన విషయం తెలుసుకున్న జగన్ మోహన్ రెడ్డి మురళీధర్‌కు ఫోన్ చేసి పరమార్శించారు. తండ్రిని కోల్పోవడం భాదాకరమని, మనోధైర్యం కలిగి వుండాలని సూచించారు. మరోమారు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో మేరిగ మురళీ ధర్‌ను కలుస్తానని చెప్పినట్లు నాయకులు తెలిపారు. వీరితో పాటు పార్టీ పెద్దలు సజ్జలు రామకృష్ణా రెడ్డి, వైవి సుబ్బా రెడ్డిలు కూడా మేరిగకు ఫోన్ చేసి ఆయన తండ్రి మరణం పట్ల సంతాపం తెలిపి పరమార్శించినట్లు నాయకులు తెలిపారు.

## రాధాసమేత గోపాలకృష్ణ స్వామి వారి ఆలయంలో తిరుకళ్యాణమహోత్సవం



**రాపూరు,ఆగష్టు16ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు సెంటర్‌లో వున్న శ్రీ। రుక్మిణీసత్యభామా సమేత రాధాగోపాల క్రిష్ణ స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీ కృష్ణజన్నాష్టమి వేడుకలలో బాగంగా స్వామి వారి తిరుకళ్యాణం నిర్వహించారు. ఉదయం స్వామి వారికి చందనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి తిరుకళ్యాణమహోత్సవం ఆలయ ప్రధానార్చకుడు హరి స్వామి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మద్య శాస్త్రోక్తంఆ నిర్వహించారు. అనంతరం మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కారక్రమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారి చందనోత్సవాన్ని, తిరుకళ్యాణాన్ని తిలకించి పూజలు నిర్వహించారు.

## ఆకట్టుకున్న చిన్నారుల వేషదారణలు



**సంగం ఆగష్టు16 ప్రభాతవార్త :** కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకొని తల్లిదండ్రులకు తమ పిల్లలకు చిన్న కృష్ణుడు వేషాలు వేసి మురిసిపోయారు. మండలంకేంద్రమై సంగంలో ఏటా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ అందులో భాగంగా కాకు మదన్ కుమారుడు కాకు మహిదేవాన్షాయాదవ్‌కి చిన్ని కృష్ణుడు వేషం,వచ్చిరాని మాటలు అందర్ని ఆకట్టుకున్నాయి.

## శ్రీ శ్రీ శ్రీ రాపూరమ్మ తల్లి ఆలయంలో శాస్త్రోక్తంగా పోతురాజు ముగ్గు



**రాపూరు,ఆగష్టు16ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ రాపూరమ్మ తల్లికి నిర్వహిస్తున్న కోలుపు(జాతర), సందర్బంగా శనివారం ఉదయం పోతురాజు ముగ్గ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారి ఆలయం ముందు బాగాన పోతురాజు ముగ్గ వేశారు. అనంతరం అమ్మవారికి పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గంగపెట్టెను తప్పెట్ల మోతతో పెద్ద గోల్ల ఇంటికి తీసుకువెల్లి పూజలు నిర్వహించారు. రాత్రి గంగపెట్టెను తీరిగి అమ్మవారి ఆలయానికి తప్పెట్ల మోతలు, యాదవుల వీరతాళ్లతో తీసుకోని వచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.



## మోనిక కు డాక్టరేట్ ప్రధానం



**వెంకటాచలం,ఆగష్టు 16,ప్రభాత వార్త:** విక్రమ సింహపురి విశ్వా విద్యాలయం లో మెరైన్ బయా లజీ విభాగానికి చెందిని కే.మోనిక కు డాక్టరేట్ ప్రధానం చేసారు.మానిటరింగ్ అఫ్ హెవీ మెటల్స్ కంట్యామి నేషన్ కమర్సి యల్లీ ఇంపార్టెంట్ ఫిష్ అండ్ ప్రాన్ స్పీసీస్ ఫ్రొం కల్లెక్ట్ నెల్లూరు కోస్ట్ అనే అంశం పై సమగ్ర పరిశోధన పూర్తి చేశారు.

## వివాహ నలుగు కార్యక్రమం లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**బిట్రగుంట ఆగస్టు 16 ప్రభాతవార్త:** బోగోలు మండలం పాత బిట్రగుంటకు చెందిన రేమాల వెంకట క్రిష్ణారెడ్డి శ్రీలత దంపతుల కుమార్తె వెంకట లక్ష్మి ప్రియ వివాహ నలుగు కార్యక్రమం శనివారం వారి నివాసంలో జరిగింది. ఈ కార్య క్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో కండ్లగుంట మధుబాబు నాయుడు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలో కరేడు పోస్టర్‌ను ఆవిష్కరించిన సీపీఎం నాయకులు



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** 18వ తేదీ ఛలో కరేడు కార్యక్రమం విజయవంతం చేయాలని తోటపల్లిగూడూరు మండలం సీపీఎం పార్టీ నాయకులు పోస్టర్ శనివారం నల్కూరు సెంటర్‌లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోటపల్లిగూడూరు మండలం సీపీఎం పార్టీ కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మాట్లాడుతూ ఇండో సోలార్ పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణను అడ్డుకునేందుకు గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభలు నిర్వహించి ప్రజలతో కలిసి ఏకగ్రీవ తీర్మాణం చేసి ప్రజలతో కలిసి ప్రభుత్వం సమన్వయం చేసి వారిని ఒప్పించి భూములు తీసుకోవాలని తప్ప ప్రజలను వ్యతిరేకించి వాళ్ళ భూములను దౌర్జన్యంగా లాక్కుంటామనడం సరికాదని ఇందుకోసమే గ్రామ సభలు గ్రామాలలోని ప్రజలతో మాట్లాడేందుకు ఖరీదు గ్రామానికి భారీ ఎత్తున సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివ, సుబ్బయ్య, యాసిన్, సునీల్, నారాయణ, భార్గవ్, ఆకుల సునీల్, గిరి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైలు లో నుంచి వ్యక్తి జారిపడి మృతి

**బిట్రగుంట ఆగస్టు16 ప్రభాతవార్త:** కావలి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.వి పాలెం కావలి రైల్వే స్టేషన్ మధ్యలో కే.ఎం నెంబర్ 217/2422 పోస్టుల మధ్య దిగువ లైన్ లో వెలుచున్న ఎం జి ఆర్ చెన్నై సెంట్రల్ నుండి హౌరా వెళ్ళు గుర్తు తెలియని రైలు బండి నుండి సుమారు 35 40 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి జారిపడి మరణించడం జరిగింది. సదరు వ్యక్తి బులుగు చుక్కలు డిజైన్ కలిగిన తెలుపు రంగు నిండు చేతుల చొక్కా, తెలుపు రంగు కట్ బనియన్, బులుగు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతదేహమును కావలి మార్చురి నందు భద్రపరచడమైనది. సదరు వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులకు తెలియజేయాల్సినది గా కోరారు.

## నృసింహుని నిత్యాన్నదానానికి రూ. 1 లక్షా 50 వేల విరాళం

**పెంచలకోన(రాపూరు),ఆగష్టు16ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్యఅన్నదానానికి శనివారం స్వామి వారి భక్తులు రూ. 1 లక్షా 50 వేల విరాళాన్ని ఆందజేశారు. కడప వాస్తవ్యులు డాక్టర్ విజయ కిశోర్ రెడ్డి కోనకు చేరుకోని తన కుటుంబసభ్యులతో కలిసి స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కార్యలయంలో డిసి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి స్వామి వారి అన్నదానానికి సంబందించి వారి విరాళం రూ. 1 లక్షా 50 వేల చెక్కును అందజేశారు. స్వామి వారి అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు డిసి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఉలవపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** మండలంలోని కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.



కృష్ణుడి బజారులోని గోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరి గాయి. స్వామివార్లను పలు రకాల పుష్పాలతో అలంక రించారు. భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కరేడు రుక్మిణి సత్యభామ సమేత మదనగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించారు. వేషధారణలో పాల్గొన్న వారికి కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.

## వాడవాడలా కృష్ణాష్టమి వేడుకలు



**కలువాయి ఆగష్టు 16 ప్రభాతవార్త :** గోకుల కష్ణా.... గోపాలకృష్ణా అంటు మండలంలోని వాడవాడలా శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా మండలంలోని పర్లకొండ గ్రామంలో శ్రీకృష్ణ స్వామి ఆలయం నందు విశేష పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వెంకటగిరి నియోజకర్గం నాయకులు బొలిగల మస్తాన్ యాదవ్ పాల్గోని స్వామి వారిని దర్శించుకున్నారు. తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామంలోని వైసిపి నాయకులు ఆయనకు ఘనంగా ఆహ్వానం పలికారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పామూరు కేశవులు, సంకల రఘురామయ్య, కేసమనేని పల్లి సర్పంచ్ సంకలకృష్ణా, బాబు,సంకల రత్నయ్య, హరిబాబు తదతరులు పాల్గోన్నారు.

## సొంత నిధులతో పిచ్చి మొక్కలు తొలగింపు



**బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త :** మండలంలోని కుల్లూరు గ్రామంలో ని మాదన్నగాలి పల్లి నుండి వచ్చే బస్సు సౌకర్యాన్ని గ్రామంలో నుండి కొనసాగించాలంటే టిడిపి నాయకులు గుంజి రవి, రాపూరు డిపో మేనేజర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఇందుకు స్పందించిన వారు గ్రామంలోని రోడ్డుకి ఇరువైపుల పిచ్చి మొక్కలతో కర్ర తుమ్మలతో ఉండా బస్సు సౌకర్యం గ్రామంలో నుండి కొనసాగించాలంటే ఇబ్బంది కరంగా ఉంటుందని వ్యక్తం చేయడంతో ఇందుకు స్పందించిన రవి తన సొంత నిదులతో రెండు జెసిబిలను ఏర్పాటు చేసి రోడ్డుకి ఇరువైపులా చెత్తా చెదారాలను తొలగించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నెల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త -వైద్యం :** 33/11 కేవీ కొండయపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం సబ్ స్టేషన్‌లో ఫోర్ ఇన్ వన్ డీసీ మాడ్యూల్ యూనిట్ ఏర్పాటు కారణంగా స్నేహనగర్, కావేరి నగర్, కొండాయపాలెం, అంబర్‌వుడ్ స్కూల్ ఏరియా, బ్యాంకు కాలనీ, నక్కలగుంట, ఎల్ఐసీ కాలనీ, సంఘమిత్ర స్కూల్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8.30గంటల నుండి 11.45 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేస్తున్నామన్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు



**వింజమూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గుహ మల్లేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తిరుమల వేద పండితులు యాగ్నిక స్వామి నారాయణ తనూజ్ విష్ణువర్ధనాచార్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలను భక్తి పూర్వకంగా నిర్వహించారు. దివ్య సన్నిధానమైన



నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీ గుహ మల్లేశ్వర లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ మన ఇంటికి వేంచేసినట్లుగా బియ్యపు పిండితో రంగవల్లులు తీర్చిదిద్ది కృష్ణ భక్తిని వ్యక్తం చేశారు. ఆలయ ప్రధాన అధిష్టాన దేవుడైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి అభిషేకములు హరిహర దేవత అయిన శ్రీకృష్ణ పరమాత్మకు పంచామృతాభిషేకం కార్యక్రమాలు నిర్వహిం చారు. ఉదయాన్నే ఏడు గంటలకు లక్ష్మీ నరసింహ స్వామి వారికి పంచామృతాభిషేకములు అనంతరం శ్రీకృష్ణ భగవానునికి పంచామృత అభిషేకము 10గంటలకు ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, పంచామృ తాభిషేకంలో మధ్యాహ్నం నివేదిన తీర్థ ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం ప్రత్యేక హారతిని అందించారు. శ్రీ యశోద కృష్ణ యాదవ భక్త బృందం ఆధ్వర్యంలో రాత్రికి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ భాగవాను స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఒకే చోట లక్ష్మీ నరసింహస్వామి శ్రీకృష్ణ భగవానుడు కొలువైన క్షేత్రంగా ఎంతో ప్రసిద్ది చెందిందని భక్తులు పరిసర ప్రాంతాల నుండే కాకుండా ఇతర జిల్లాల రాష్ట్రాల నుండి కూడా వచ్చి స్వామివారిని దర్శించుకుని ఆయన కృపకు పాత్రులు అవుతున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ పాలక మండలి మాజీ చైర్మన్ లెక్కల చినకొండరెడ్డి, ఆలయ ఎగ్జిక్యూటీవ్ అధికారి బండి శాంతయ్యలు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల వ్యాఖ్యతగా ఆకిలి రవి ప్రసాద్, నారాయణ, గౌతమాచార్యులు, గౌతం నరసింహచార్యులు, శ్రీవల్లభ నరసింహచార్యులు, వింజమూరు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, యాదవ భక్త బృందం గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## అల్లూరులో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**అల్లూరు,ఆగస్టు 16,ప్రభాతవార్త:** అల్లూరు బ్రహ్మానంద గీత ఆశ్రమంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వ హించారు . విశ్వరూప రూప దర్శనం లో ఉన్న శ్రీకృష్ణ పరమాత్ముడికి ఉద యం నుండి ప్రత్యేక పూజ లు గోపూ జ. హోమం. భజన సంకీర్తనలు భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. మాజీ శాసనస భ్యులు కాటం రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బ్రహ్మానంద గీతాశ్రమం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ప్రతి సంవత్సరం వేడుకగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అందరికీ ఉపయోగపడాలని ఉద్దేశంతో గీతా ఆశ్రమాన్ని స్థాపించామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శిం చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



**బుచ్చి ఆగష్టు 16 ప్రభావార్త :** బుచ్చిరెడ్డిపాళెం పుట్ట వీధిలో త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి, మూడు రోజులు పాటు జరగను న్న వేడుకల్లో భాగంగా మొదట రోజు ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భగవద్గీత పారాయణం చేశారు. నందగోపాలుడి దర్శన కోసం ఆలయంలో బారులు తీరారు. భక్తి ఆరాధనతో ఆలయ ప్రాంగణం పులకరించింది. శ్రీకృష్ణ నామస్మరణతో ప్రాంగణం హోరెత్తింది. విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రబోద రాకాసి కృష్ణా మాట్లాడుతు శ్రీకృష్ణ భగవానుడు ప్రజలకు ఆయురారోగ్యాలు,సకల సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. అన్ని విషయాల్లో మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం సాధించవచ్చున్నారు. చిన్ని కృష్ణుని జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణుడు దైవమై రక్షిస్తు గురువులా నేర్పిస్తు,స్నేహితుడై వెన్నంటి నిలుస్తున్న నందగోపాలుని ఆశీస్సులతో ప్రజలంతా ఆనందగా జీవించాలని ప్రార్ధించారు. ఈసదర వేడుకలలో రాకాసి కృష్ణ,శ్రీహరి, పముజుల నాగయ్య, మక్తల సుమలత,శ్రీదేవి, ధనమ్మ, కావ్య తదితరులు పాల్గోని పై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## కృష్ణాష్టమి సంబరాల్లో శేషు స్కూల్ చిన్నారులు



**నెల్లూరు రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నెల్లూరు రూరల్ లోని గుర్రం బాబయ్య కళ్యాణ మండపంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో శేషు స్కూల్ చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ప్రేక్షకులను అలరించారు. టీచర్ శశికళ ఆధ్వర్యంలో చిన్నారులు అద్భుతమైన నృత్యాలు ప్రదర్శించి కృష్ణ లీలలను కన్నుల పండువగా చూపి ంచారు. చిన్నారుల కోలాటాలు, నృత్యాలు చూసిన ప్రతి ఒక్కరూ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా శేషు స్కూల్ కరస్పాండెంట్ శేషు మాట్లాడుతూ మా స్కూల్‌లో చదువుతో పాటు పిల్లల్లో సంస్కృతి, సంప్రదాయాలు, దేశభక్తిని పెంపొందించేలా తీర్చిదిద్దుతున్నాం. విద్యా ర్థులు చదువులోనే కాక, భారతీయ విలువల్లోనూ ముందుకు సాగాలని మేము కృషి చేస్తున్నాం అని పేర్కొ న్నారు. కార్యక్రమానికి సహకరించిన లీలా కృష్ణ యాదవ్‌కి శేషు స్కూల్ యాజమాన్యం విద్యార్థులు ధన్యవా దాలు తెలిపారు.

## క్యాన్సర్ బాధితులకు అబైడింగ్ హోప్ ట్రస్ట్ ఆపన్నహస్తం



**నెల్లూరు రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** అబైడింగ్ హోప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 50 మంది క్యాన్సర్ రోగులకు పౌష్టి కాహార కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన జిల్లా జనరల్ సెక్రటరీ గుణకల కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులకు ప్రభుత్వం ద్వారా అవసరమైన మందులు అందేలా కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. క్యాన్సర్ బాధితులని ఉద్దేశించి ట్రస్ట్ డైరెక్టర్ డా. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల 50 మంది క్యాన్సర్ రోగులకు ఒక్కొక్కరికి రూ.1500 విలువైన పౌష్టికాహారం ఉచితంగా అందిస్తున్నామన్నారు. దీని ద్వారా రోగులకు ఆరోగ్యం పట్ల నమ్మకం పెరుగుతుంది. నీరసం తగ్గి శక్తి పెరిగి జీవితం పట్ల ఆశ నింపబడుతుంది అని అన్నారు. అదనంగా ఆయన పేర్కొంటూ, దురదృష్టవశాత్తు క్యాన్సర్ రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వైద్య ఖర్చులతో పాటు సరైన ఆహారం అందించడంలో చాలా కుటుంబాలు కష్టపడుతున్నాయి. మందులతో పాటు పౌష్టికాహారం రోగులకి ప్రాణాధారం వంటిది, ముఖ్యంగా కీమోథెరపీ లేదా రేడియేషన్ వంటి చికిత్సలు పొందుతున్నవారికి ఇది అత్యవసరం. ఇలాంటి సమయంలో వారికి ఆత్మవిశ్వాసంతో పాటు అన్ని విధాల అండగా ఉండేందుకు అబైడింగ్ హోప్ ట్రస్ట్ ఎల్లప్పుడూ వారి పక్కనే ఉంటుంది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జయ టీచర్, నిఖిల్ ఇంజనీర్, క్రాంతి, హేమచంద్రతో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పాల్గొన్నవారు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు క్యాన్సర్ బాధితులకు ఆశాకిరణంలా వస్తున్నాయన్నారు. రోగులు మాత్రమే కాకుండా వారి కుటుంబాలకు కూడా ధైర్యం కలిగిస్తున్నాయి అని ట్రస్ట్ వారిని అభినందించారు. సమాజంలోని మరిన్ని ఎన్జీవోలు, దాతలు, మంచి మనసున్న వారు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## రామలింగాపురం అండర్ బ్రిడ్జ్‌లో 60 లక్షల సి.సి. రోడ్డు పనులు వేగవంతం

– టిడిపి నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలన



**నెల్లూరు రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 19వ డివిజన్ రామలింగాపురం అండర్ బ్రిడ్జ్ వద్ద జరుగుతున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రూ.60 లక్షల వ్యయంతో జరుగుతున్న ఈ పనులను శనివారం ఉదయం టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు నాణ్యతతో, వేగంగా పూర్తిచేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు గోపాలయ్య, జానా శివయ్య, యుగంధర్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలువాయిలో ఉన్నతి సర్జికల్ కేర్ ఉచిత వైద్యశిబిరం



**కలువాయి ఆగష్టు 16 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలోని యుటిఎఫ్ కార్యాలయం నందు శనివారం పొదలకూరుకు చెందిన ఉన్నతి సర్జికల్‌కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో గ్రామస్తులు పాల్గోని అనేక రకాల ఆరోగ్య పరీక్షలను చేయించుకున్నారు. డాక్టర్ బి. శివకుమార్,డాక్టర్ దీప్తిల ఆధ్వర్యంలో వైద్యశిబిరానికి వచ్చిన సంబందిత రోగులకు గర్భకోశ , మూత్ర సమస్యలు, డయాబిటిస్,తోపాటు క్యాన్సర్‌కి సంబందించి ప్రత్యేకమైన పరీఓలు నిర్వహించారు. అవసరమైన మేరకు ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య దోరణి వ్యవహారించకుండా ముందస్తు జాగ్రత్తలు వహించి అనారోగ్యంగా ఉన్న ఎడల త్వరితగని వైద్యులను సంప్రదించి తగని చికిత్సలు నిర్వహించడం వల్లన పెద్ద ప్రమాదాల నుండి బయట పడడం జరుగుతుందని ప్రత్యేకంగా ప్రతి ఒక్కరు మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా చూసుకోవాలని డాక్టర్ శివకుమార్ తెలిపారు.ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నిర్వాహకులు వజ్రాల శ్రీనివాసులు, నాగిరెడ్డి బాబు, బియ్యపు శ్రీనివాసులు, పార్లపల్లి మల్లికార్జునరెడ్డి పాల్గోనగా మోదు శ్రీనివాసులు ,సాత్విక్‌లు పర్యవేక్షించారు.

## నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు



**నెల్లూరు రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతు న్నాయి. శనివారం ఉదయం 24వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో రూ. 1.40 కోట్లు వ్యయంతో సిసి డ్రైన్ల నిర్మాణానికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అరవ శాంతి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శివారు ప్రాంతాలకు కనీస వసతులు కల్పించడంలో ఎలాంటి రాజీపడము. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తాం" అని అన్నారు. నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా. ఒకే నియోజకవర్గం నుంచి మూడుసార్లు గెలిచిన నాయకుడిగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఆయనతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్, కోక్లస్టర్ ఇంచార్జ్ కుల్లూరు రాఘవేంద్రరావు, డివిజన్ అధ్యక్షులు గుండాల రవి, టిడిపి నాయకులు అరవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్‌గా తలచీరు మస్తాన్‌బాబు



**నెల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త –వైద్యం :** పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్‌గా తలచీరు మస్తాన్‌బాబు నియమితులయ్యారు. డైరక్టర్లుగా నియమితులైన కోదూరు పెంచల భాస్కర్‌రెడ్డి, గంటా మల్లికార్జున యాదవ్. నెల్లూరు వేదాయపాలెం కార్యాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన చైర్మన్, డైరక్టర్లు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన రైతులకు రుణాలు అందించే విషయంలో మెరుగైన సేవలు అందించాలని సూచించిన సోమిరెడ్డి.

## జనసేన ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు, పలకలు పంపిణీ



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చిన్న పిల్లలకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తోటపల్లిగూడూరు మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పవన్ ముఖ్య అతిధిగా విచ్చేసి పలకలు నోట్ బుక్స్ పేద విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు పలకలు, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు అందజేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఇవే కాకుండా పేదలకు ఎప్పటికి అందుబాటులో ఉండి పేద విద్యార్థులను ఆదుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికి అందిస్తూ ఉంటానని ఈ సందర్బంగా ఆయన తెలిపారు. తాను చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని ఈ స్థాయికి వచ్చినట్లు గుర్తు చేశారు. అలాగే నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని పేద విద్యార్థులు చదువులు పట్ల అవగాహన తక్కువగా ఉంటుందని అట్టి వారిని ఉపాధ్యాయులుగా మీరు తీర్చిదిద్ది వారిని మంచి మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాయవరపు కుమార్, ముత్యాల అమర్నాథ్ బాబు, చందు, తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధికి గండి కొడితే ఆందోళన ఉధృతం చేస్తాం



**బిట్రగుంట ఆగస్టు 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మత్స్యకారుల జీవనోపాధికి తమిళనాడుకు చెందిన కడలూరు పెద్ద బూట్లు అడ్డు తగిలి మత్స్య సంపదను దోచుకోబోతున్నాయని మత్స్యకార గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు మండల కేంద్రమైన జువ్వలదిన్నె సముద్ర తీరాన 100 గ్రామాల మత్స్యకార గ్రామ పెద్దలతో సమావేశం జరిగింది మత్స్యకార ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తమిళనాడుకు చెందిన బోట్లతో తాము పడుతున్న ఇబ్బందులని పలుమార్లు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని దీనిపై చర్యలు తీసుకోకపోతే త్వరలో జాతీయ రహదారి, జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు

## వైభవంగా శ్రీకృష్ణ, రుక్మిణి కళ్యాణం



**కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం చిన్నపడుగుపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కృష్ణసాయి మందిరంలో శనివారం కృష్ణాష్టమి పర్వది నం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్య ంలో అభిషేక పూజలను సాంప్రదా యబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పర్వ దినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణ రుక్మిణి కళ్యాణ వేడుకలను కడుకమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి కళ్యాణ విశిష్టతను వివరించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదు గంటల పాటు విద్యుత్ కోత

– పండుగ వేళ అల్లాడిపోయిన ప్రజలు



**కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. దీనికి తోడు శనివారం వివాహాలకు సంబంధించిన అనేక కార్యక్రమాలు ఉండడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు. ఈ ఐదు గంటల పాటు ట్రాన్స్‌కో సిబ్బంది, అధికారులు మరమ్మతుల్లో ఉండడంతో పండుగ వేళ ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు పండుగ వేళల్లో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టకూడదని ప్రజలు కోరుతున్నారు.

## కుబేర కుంకుమ అలంకా రంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు దేవస్థానంలో శ్రావణమాస పర్వదినం సందర్భ ంగా అమ్మవారు కుబేర కుంకుమ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు నందకిశోర్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఉభయకర్తలుగా రాజా వెంకట సురేష్, లక్ష్మీమాధవి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు సీహెచ్ వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి రమేష్‌బాబు, భక్తులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ



కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్, స్వామి, షణీంధ్ర స్వామి, భక్తులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పల్లకి సేవకు కుమారి రాగ సుజాత, పూలంగి సేవకు తులసీ సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## రాధే రాధే కృష్ణ మందిరంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**వెంకటాచలం,ఆగష్టు 16,ప్రభాతవార్త:** వెంకటాచలంలోని రాధే రాధే కృష్ణ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు పూజారులు రాధా కృష్ణుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు భక్తులతో ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు పూజలు చేయించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకాలు చేసి తీర్ధ ప్రసాదాలు స్వకరించారు శ్రీ సాయి దర్బార్ అద్దాల మందిరం వారిచే కోలాటం పండరి భజన కార్యక్రమం చేశారు శ్రీకృష్ణ రాధా దేవి వేష దారణలో పిల్లలు పెద్దలు కోలాటం ఆడి అలరించారు కోనేరు శ్రీకాంత్ లలిత దంపతులు అన్నదానం కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు మనోజ్ గుప్తా వరదగల్లు హరిబాబు మంది పాటి రమేష్ బాబు గజ్జల శంకరమ్మ పుత్తూరు వెంకట రత్నం చల్లా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల తరువాత మరలా దొడ్ల కుటుంబానికి వవ్వేరు బ్యాంకు అవకాశం దక్కింది : డాక్టర్ నమృతారెడ్డి



**బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో 2 ఏకరాల విస్తీర్ణంలో ఎంతో చక్కగా ఉన్న వవ్వేరు కో ఆపరేటివ్ బిల్డింగ్, పెద్దఎత్తున రైతుల్ని చూస్తే చాలా ఆనందంగా వుందని వవ్వేరు బ్యాంకు వ్యవస్థాపకులు దొడ్ల లక్ష్మీనరసారెడ్డి ముని మనమరాలు డాక్టర్ బి.నమృతారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. వవ్వేరు బ్యాంకు చైర్మన్‌గా దొడ్ల విజయలక్ష్మీ ప్రమాణస్వీకరంలో ఆమె ఉద్వేగభరితంగా మాట్లాడారు. 1957 లో రైతుల అభ్యున్నతిని కాంక్షించి మా ముత్తాత దొడ్ల లక్ష్మీనరసారెడ్డి 2 ఏకరాలు పొలాన్ని బ్యాంకు కేటాయించి బ్యాంకుని ఏర్పాటుచేశారు. 1957 నుండి 95 వరకు దొడ్లవారి ఆధీనంలోనే బ్యాంకు వున్నింది. 30 సంవత్సరాల తరువాత మర లా దొడ్ల వారి కుటుంబంకి అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశం ఇచ్చిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి డాక్టర్ నమృత ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బ్యాంకు వున్న స్థలం మొత్తం సుమారు 70 కోట్లు విలువ చేస్తుందని పెద్దలు చెబుతుంటే చాలా ఆనందంగా ఉందని ఆమె ఉద్వేగానికి గురైయ్యారు. రైతులందరు ఈ బ్యాంకును మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆమె కోరారు.వవ్వేరు బ్యాంకు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందంటే మాకుటుంబానికి ఎంతో సంతోషంగా ఉందని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## బుచ్చి తహసిల్దారును సన్మానించిన నాయకులు



**బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త** స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకోని బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా మండలంలోని నాయకులు శనివారం ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పంచేడుకు చెందిన కోప్పోలు అమర్‌నాద్‌రెడ్డి, మినగల్లు నాయకుడు సురేష్‌రెడ్డి,కావలి వెంకటేశ్వర్లు ఆయనకు మాలలు వేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అమర్‌నాద్‌రెడ్డి మాట్లాడుతు తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లుకు ప్రభుత్వం అవార్డు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. నిత్యం ప్రజల మద్యలో ఉంటు వారి సమస్యల సాధనకు కృషి చేసే మంచి అధికారి తహసిల్దారు వెంకటేశ్వర్లు అని కొనియాడారు. ఆర్ఐ శాంతిప్రియ, విఆర్ఓ సుష్మా,రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ప్రజల హర్షం



**దగదర్తి, ఆగష్టు 16, ప్రభాతవార్త** దగదర్తి మండలం తడకలూరు గ్రామ పంచాయతీలోని పాత అరుంధతివాడలో 16కేవీ సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంక టకృష్ణారెడ్డి ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి సూచనల మేరకు తడకలూరు గ్రామ టీడీపీ నాయకుడు మాజీ సర్పంచ్ జలదంకి శ్రీహరి ఆధ్వర్యంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పట్ల అరుంధతివాడ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తడకలూరు గ్రామంలో పాత అరుంధతీయవాడలో ఎన్నో సంవత్సరాలుగా లోఓల్టేజి కారణంగా విద్యుత్ ఉన్నా లేనట్టుగా గుడ్డి కరెంటుతో ఇబ్బంది పడు తున్నారు. ఈ విషయాన్ని ఇటీవల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటి కార్యక్రమంలో తెలియజేయగా వెంటనే ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించిన అరుంధతీయ వాడలో 16కేవీ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చడం జరిగింది. లోఓల్టేజి సమస్యను పరిష్కరించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## లుంబిని విద్యాలయంకి అపస్మా అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డు అందజేత




చేజర్ల ఆగష్టు 16 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని పదోతరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సా ధించిన లుంబిని ప్రవేటు విద్యాల యానికి 2024-25 సంవత్సరంకి గాను శనివారం అపస్మా అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాలలో 6 వందల మార్కులు గాను 596 మార్కులు సాధించడంతో లుం బిని పాఠశా లకు చీరాలలో ఎమ్మెల్యే ఎం.మాల కొండయ్యయాదవ్ అవార్డును లుంబిని పాఠశాల యాజ మాన్యం డి రమేష్‌కి అందజేశారు. అనంతరం లుం బిని విద్యాలయానికి అవార్డు అందజేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి ఎంవి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## గౌతు లచ్చన్నకు ఘన నివాళి



**నెల్లూరు క్రైమ్, ఆగష్టు 16, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు-కూలీల హక్కుల పోరాట యోధుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జయంతి సందర్భంగా జిల్లా యస్.పి. జి కృష్ణకాంత్ తన కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లచ్చన్న రైతుల కోసం, ఓటు హక్కు లేని ప్రజల కోసం పోరాటం చేశారని, పలాసలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్య మంలో కూడా పాల్గొని, బ్రిటిష్ రాజ్‌కు వ్యతిరేకంగా లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలి చ్చిన కితాబే సర్దార్ అని కొనియాడారు. రాజకీ యా లలోపారదర్శకత, నిజాయితీ ప్రజా సేవకు ఆయన ఒక మంచి ఉదాహరణగా పేర్కొన్నారు.

## రాజకీయ విలువల కోసం పనిచేసే వ్యక్తి ఆర్ డి విల్సన్ .....



**కావలి ఆగష్టు16 ప్రభాతవార్త** కావలి శాసన సభ్యులు దిగుమతి వెంకట కృష్ణారెడ్డిని తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి. విల్సన్ (శరత్ చంద్ర.) శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి ఆర్ డి విల్సన్ ను దృశ్యాలు వాలతో ఘనంగా సత్కరించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు సాహితీ రంగంలో విశేష కృషి చేస్తున్న విల్సన్ కి బాధ్యతాయుత మైన పదవి ఇవ్వడం హర్షనీయం అని ఈ సందర్భంగా తెలియజేశారు. కావలి వాసి కావడం విద్యార్థి జీవితం లో తన సహచరుడు కావడం ఆనంద దాయకం అన్నారు.రాజకీయ విలువల కోసం పని చేసే వ్యక్తి కి పదవి ఇవ్వడం ద్వారా కూటమి ప్రభుత్వం మంచి సందేశం ఇచ్చినట్టు అయ్యింది అన్నారు ఆయన. తెలుగు భాష ఔన్నత్యం పెంచడానికి ఈ పదవి ఉపకరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు కుట్టు బోయిన బ్రహ్మానందం, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి ,బిజెపి కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నెల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త -వైద్యం బాలాజీ నగర్‌లోని టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు.

## క్యాన్సర్ బాధితులకు ఆసరాగా నిర్మల్ కుమార్




**నెల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త** నెల్లూరులోని కొండాయపాలెం గేటు వద్దనున్న అబైండింగ్ చర్చి టైటిల్స్ నిర్మల్ కుమార్ పెద్ద మనసుతో పేదలకు సాయం అందిస్తున్నారు. అనేక రుగ్మతలతో బాధపడుతున్న పేద ప్రజలకు తన వంతు సాయంగా సేవా కార్యక్రమాలు చేస్తూ వారికి ఆసరాగా నిలుస్తున్నారు. శనివారం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్న పేదలకు న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ హాజరై తన చేతుల మీదుగా క్యాన్సర్ బాధితులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించారు. ఈ సందర్భంగా గురుకుల కిషోర్ మాట్లాడుతూ నిర్మల్ కుమార్, అనేక మంది పేద క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తుండడం సంతోషదాయకమన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు కూడా న్యూట్రిషన్ ఫుడ్ ఆయన అందిస్తున్నారని, సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. క్యాన్సర్ రోగులకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వల్లవారికి కుటుంబంలో కొంత ఊరట లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ బాధితులలో అబైండింగ్ హోప్ చర్చి నిర్మల్ కుమార్, సమాజ సేవకురాలు జయమ్మ, విలియమ్స్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్, సిటీ నాయకులు కేశవ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో ఘనంగా ఏపిజిఈఎ గుర్తింపు దినోత్సవం




**నెల్లూరు కలెక్టరేట్, ఆగష్టు 16, ప్రభాతవార్త** నేడు నగరంలోని శ్రీ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంఘ గుర్తింపు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ చక్రవర్తి, మాజీ జిల్లా అధ్యక్షులు వై రమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బి సుధాకర రెడ్డి అధ్యక్షత వహించారు. సుధాకర రెడ్డి మాట్లాడుతూ సంఘానికి గుర్తింపు వచ్చి నేటికి 6 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల సాధనకై పాటుపడుతూ, వారి సంక్షేమానికి పాటుపడుతూ ఏపిజిఈఎ ముందుకెళుతూ ఉందని అన్నారు. ఈనాటి గుర్తింపు దినోత్సవ స్ఫూర్తితో కార్యవర్గ సభ్యులు ఉద్యోగ సేవలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి సంఘ ప్రతిష్ఠ పెంచాలని సూచించారు. అలాగే జిల్లా కార్యదర్శి రాంప్రసాద్ ప్రస్తుతం ఏపిజిఈఎ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టీ త్రాగుతూ మాట్లాడుకుందాం రండి కార్యక్రమంపై పలువురు కార్యవర్గ సభ్యుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళావిభాగం చైర్ పర్సన్ సుజాతాబాయి, సచివాలయ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు బషీర్, జిల్లా సంయుక్త కార్యదర్శి దినేష్, సిటీ యూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, పెన్షనర్ సంఘ కోశాధికారి విశ్వనాథం, శశి కుమార్, కోవూరు తాలూకా అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్, చంద్రకిరణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా సిద్దు జన్మదిన వేడుకలు..

### సిద్దు సేవలు అద్భుతం కావ్య కృష్ణారెడి
### 200 పైగా యువకులు పాల్గొని రక్తదానం చేశారు
### 500మందికి పేదవారికి అన్నదానం చేశారు



**కావలి ఆగష్టు16 ప్రభాతవార్త** కావలి జనసేన యువ నాయకుడు సిద్దు జన్మదిన వేడుకలు కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద ఆయన స్నేహితులు,శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ జనసేన నాయకుడు సిద్దు కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీ తరుపున అనేక పోరాటాలు,ఉద్యమాలు,సేవా కార్యక్రమాలు చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని వీటన్నిటితో క్రీడాలను ప్రోత్సహిస్తూ క్రీడాకారుల్ని మద్దతుగా నిలబడుతున్నారని కొనియాడారు. సిద్దు స్నేహితులు,శ్రేయోభిలాషులు,పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



**కావలి ఆగష్టు16 ప్రభాతవార్త** కావలి పట్టణంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతు లచ్చన్న సాధారణ కుటుంబంలో పుట్టినా అసాధారణ వ్యక్తిత్వాన్ని చూపించి, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడారన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. సర్దార్ వల్లభభాయి పటేల్ తర్వాత సర్దార్ బిరుదు పొందిన ఏకైక తెలుగువాడు గౌతు లచ్చన్న అని, ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, పోరాట పటిమ వల్లే ఈ బిరుదు లభించిందన్నారు. స్వాతంత్ర సమరంలో 43 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించడం ద్వారా ఆయన దేశభక్తిని చాటుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మూడు సార్లు, ఎమ్మెల్యేగా పలుమార్లు ఎన్నికై ప్రజాసేవ చేసిన లచ్చన్న కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానుభావుడన్నారు. బడుగు-బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. వృత్తిరీత్యా గౌడుకైనా, మద్యపానం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని భావించి, సమాజ భవిష్యత్తు కోసం మద్యపానాన్ని నిషేధించాలని పోరాడిన ధీరుడు లచ్చన్న అని, ఆయన చూపిన మార్గంలో నడవడం మన అందరి బాధ్యత అని అన్నారు. లచ్చన్న జీవితం ఒక స్ఫూర్తి దీపం అన్నారు. సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతి, సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు కావలి ప్రజలకు ఒక స్ఫూర్తిదాయక సందర్భమయ్యాయని, ఆయన కలల సాకారం కోసం రాజకీయ రంగంలో, ప్రజాసేవలో తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సమాజ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నారెడ్డిపాళెంలో కోలహలంగా ఉట్టి మహోత్సవం



**సంగం ఆగష్టు 16 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారామస్వామి దేవస్థానం వద్ద కృష్ణాష్టమి పురస్కరించుకొని కోలహలంగా ఉట్టి మహోత్సవాన్ని నిర్వహించారు. పిల్లలు కోలహలంగా ఉట్టి కొట్టారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా పొనకా మోహన్‌రెడ్డి వ్యవహారించారు. కార్యక్రమాలను వెంగారెడ్డిపాళెంకి చెందిన కనుమూరు సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కనుమూరు విజయలక్ష్మీ, రంజిత్‌రెడ్డి, డాక్టర్ దివ్యారెడ్డి, యాళ్ళగోపాల్‌రెడ్డి,చెన్నారెడ్డి గోపాల్‌రెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ఆత్మారామస్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## నెల్లూరు సిటీలో టిడిపి నుంచి వైసిపిలోకి 20 కుటుంబాల చేరిక



**నెల్లూరు రూరల్, ఆగష్టు 16, ప్రభాతవార్త** నెల్లూరు సిటీ నియోజ కవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ రోజురోజుకి పెరుగుతోంది. ఈ క్రమంలో రాంజీ నగర వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మరోసారి చేరికలు జరిగాయి. నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపి నుంచి 20 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఈ చేరికలు 10వ డివిజన్ వైసీపీ నేత జి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడిన ఆయన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ బలోపేతం దిశగా చురుగ్గా పనిచేయాలని, రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే అందరి లక్ష్యంగా ఉండాలని సూచించారు. అలాగే డివిజన్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని నేరుగా పార్టీ కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చని ఆయన అన్నారు. ప్రస్తుతం పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యం ఇవ్వబడుతుందని చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ చేరికలతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు





కోవూరు, ఆగష్టు 16 ప్రభాతవార్త : కోవూరులోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ కృష్ణ పరమాత్మునికి శనివారం కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలమునే అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అనంతరం భక్త బృందం ఆధ్వర్యంలో హరినామ సంకీర్తనలు సాంప్రదాయబద్దంగా చేపట్టారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యమ్రాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



పెంచలకోన(రాపూరు),ఆగష్టు16ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్చరణలతో కళ్యా ణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## సిద్దవరం క్రిష్ణమందిరంలో ఘనంగా గోకులాష్టమీ వేడుకలు

### ..భక్తి శ్రద్దలతో స్వామి వారి కళ్యాణం



**రాపూరు,ఆగష్టు16ప్రభాతవార్త** మండలంలోని సిద్దవరం బిసీ కాలనీలో వున్న శ్రీశ్రీశ్రీ రుక్మిణీ సత్యభామ సమేత, శ్రీకృష్ణ మందిరంలో శనివారం గోకాలాష్టమి(కృష్ణామి) సందర్భంగా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం, పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 7.45 నుండి మద్యాహ్నం 12.05 వరకు స్వామి వారి కళ్యాణం వేదపండితుల వేదమంత్రోఛ్చరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదుపరి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వామి వారి ఆలయం వద్ద కోలాటం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 12 గంటలకు స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమం అత్యంత వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారికి పూజలు నిర్వహించారు.